క్లుప్తంగా

18న 'నాగలి కూడా ఆయుధమే' ఆవిష్కరణ

విజయవాడ కల్చరల్: బందురోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో ఈ నెల 18వ తేదీ ఉదయం 11 గంటలకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విల్సన్‌రావు కొమ్మవరపు రచించిన 'నాగలి కూడా ఆయుధమే' కవితా సంపుటి ఆవిష్కరణ సభ జరుగుతుందని మల్లె తీగ సాహిత్య వేదిక నిర్వాహకుడు కలిమిశ్రీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కవితా సంపుటిని ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు ఆవిష్కరిస్తారని, విప్లవ రచయితల సంఘం అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ ఘంటా విజయకుమార్, యువ కవి అనిల్ డ్యానీతోపాటు పలువురు సాహితీవేత్తలు పాల్గొంటారని పేర్కొన్నారు.

మల్లేశ్వర స్వామి సన్నిధిలో సహస్ర లింగార్చన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామి సన్నిధిలో స్వామికి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. సహస్ర లింగార్చనలో పలువురు ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు. నిత్యం ఉదయం తొమ్మిది గంటలకు సహస్ర లింగార్చన జరుగుతుందని అర్చకులు తెలిపారు. సాయంత్రం స్వామి వారికి ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవ, ఆకాశ దీపోత్సవం, పల్లకీ సేవ నిర్వహించారు. సేవలో భక్తులు ఉభయదాతలు పాల్గొన్నారు.

వాటర్ స్పోర్ట్స్ క్రీడాకారులకు ప్రశంసలు



పటమట(విజయవాడతూర్పు): 37వ నేషనల్ గేమ్స్ వాటర్ స్పోర్ట్స్‌లో రజత పతకం సాధించిన క్రీడాకారులు ఎస్.గాయత్రి, భార్గవి, చిన్నాను నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రశంసించారు. కమిషనర్‌ను వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో క్రీడాకారులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కానోయింగ్, కయాకిన్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో పథకాలు గెలిచి విజయవాడ ఖ్యాతి పెంచారని అభినందించారు. వాటర్ స్పోర్ట్స్‌లో క్రీడాకారులను పెంచేందుకు, వారిని ప్రోత్సహించేందుకు నగరపాలక సంస్థ నుంచి అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో వాటర్ స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బలరాం నాయుడు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జగదీష్, కోచ్‌లు శ్రీనివాస్, బాబురావు ఉన్నారు.

సూపర్‌స్టార్ కృష్ణకు ఘన నివాళి



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఆలిండియా సూపర్ స్టార్ కృష్ణ-మహేష్‌బాబు ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షుడు కె.సుధాస్వామి ఆధ్వర్యంలో సినీ నటుడు కృష్ణ ప్రథమ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. లెనిన్ సెంటర్‌లోని సాయిబాబా ఆలయంలో కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు కృష్ణ అభిమానులు అన్నదానం, మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. అనాథ ఆశ్రమాల్లో వృద్ధులకు పండ్లు, కేకులు, బ్రెడ్లు పంచారు. ఈ సందర్భంగా సుధాస్వామి మాట్లాడుతూ సూపర్‌స్టార్ కృష్ణ సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ అభిమానులు శీరం బుజ్జి, తాడి శివ, కృష్ణ, విజయ్, టైలర్, వాణి, బసవయ్య, సాయి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్వతీదేవిగా భ్రమరాంబ దర్శనం



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో కొలువై ఉన్న అమ్మవారు బుధవారం పార్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో జరుగుతున్న కార్తిక నక్షత్రదీక్షా మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో వివిధ ప్రత్యేక వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు చేశారు. పార్వతీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలను నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి పంచహారతులు, అనంతరం గంగాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు పల్లకీ సేవ నిర్వహించారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు



కొండ ప్రాంతంలో మెట్ల నిర్మాణంపై అధికారులకు సూచనలిస్తున్న వెలంపల్లి

భవానీపురం(విజయవాడపశ్చిమ): విజయవాడ నగరాభివృద్ధిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతోపాటు అందుకు అనుగుణంగా నిధులు మంజూరు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. అందులో భాగంగానే పశ్చిమ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. స్థానిక 47వ డివిజన్‌లో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 47వ డివిజన్ కార్పొరేటర్ గోదావరి గంగతో కలిసి వెలంపల్లి బుధవారం విస్తృతంగా పర్యటించారు. డివిజన్‌లో జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండ ప్రాంతంలో విద్యుత్ స్తంభాల సమస్యను స్థానికులు తన దృష్టికి తసుకొచ్చారని చెప్పారు. వాటిని త్వరితగతిన ఏర్పాటు చేస్తానని తెలిపారు. మెట్లు, డ్రెయిన్లు, కరెంట్ స్తంభాలు, ర్యాంప్‌లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న జలీల్‌ఖాన్ అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేశారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు. విద్యాధరపురం ఆర్టీసీ డిపో పక్కన నిర్మించనున్న స్టేడియం నిర్మాణంలో భాగంగా తొలుత గ్రౌండ్‌ను అభివృద్ధి చేశామని తెలిపారు.

సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకే..

డివిజన్లలో సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకే పర్యటనలు చేస్తున్నామని మేయర్ రాయన భాగ్యలక్ష్మి తెలిపారు. ఇప్పటికే పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను అక్కడికక్కడే క్షేత్రస్థాయిలో పరిష్కరించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ వైఎస్సార్ సీపీ నాయకులు కూరాకుల నాగ, దేరంగుల వెంకట రమణ, వరకాల జోషి, యరజర్ల మురళి, మద్దిరాల కమలాకర్, కామశ్ల జోజి, కడిమెళ్ల కాశేశ్వరరాజు, దిద్దుకూరి శివ, నన్నం దుర్గ, ఇలిపిల్లి విజయలక్ష్మి, తాండ్ర ఇంద్రకుమార్, సోమిశెట్టి వెంకటేష్, మజ్జి శ్రీను, శిరం వెంకట్రావు, బోయళ్ల రాజేష్, ఐతా కృష్ణకిషోర్, కామశ్ల కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితం అంధకారం

జువైనల్ హోమ్ పర్యవేక్షణాధికారి రామమోహన్‌రెడ్డి



బాలురును ఉద్దేశించి మాట్లాడుతున్న రామమోహన్‌రెడ్డి

భవానీపురం(విజయవాడపశ్చిమ): విద్యార్థులు, యువతలో కొంత మంది మాదక ద్రవ్యాలకు బానిసలై పోతున్నారని, అవి వారి జీవితాలను నాశనం చేస్తాయన్న విషయాన్ని గుర్తించాలని జువైనల్ హోమ్ పర్యవేక్షణాధికారి పి.రామమోహన్‌రెడ్డి హెచ్చరించారు. బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం నవజీవన్ మాల భవన్ ఆధ్వర్యాన విద్యాధరపురం కబేళా రోడ్‌లో గల ప్రభుత్వ బాలుర పరిశీలనా గృహంలో 'సే నో టు డ్రగ్స్' అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరదాగా అలవాటు చేసుకుని చివరికి మత్తు పదార్థాలు లేకుండా జీవించలేని పరిస్థితికి యువత రావడం దురదృష్టకరమన్నారు. సరైన అవగాహనతో ఆ అలవాటు నుంచి బయట పడవచ్చని సూచించారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రామ్ మేనేజర్ గోళ్లమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలకు బానిసైనవారిని గుర్తించి సంబంధిత పునరావాస కేంద్రాలను సంప్రదించి అక్కడ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకురావచ్చన్నారు. సంస్థ జోనల్ కో ఆర్డినేటర్ కె ప్రియాంక మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల ప్రభావం బాలలపై ఎక్కువగా ఉంటుందన్నారు. ముందు జాగ్రత్తతో ఆ అలవాటు, ఆలోచనల నుంచి బయటపడేలా వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలిచిన బాలురకు బహుమతులను అందచేశారు.

బాలలపై అధిక ప్రభావం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): మాదక ద్రవ్యాలతో బాలలపై అధిక ప్రభావం పడుతోందని నవజీవన్ బాలభవన్ జోనల్ కోఆర్డినేటర్ ఎండీ వసంత కుమారి అన్నారు. నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా వన్‌టౌన్‌లోని పాదర్తి సుందరమ్మ నగరపాలకసంస్థ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'మాదక ద్రవ్యాల నిర్మూలనలో బాలల యువత పాత్ర' అంశంపై బుధవారం సందేశాత్మక లఘు చిత్ర, నాటిక ప్రదర్శన, పలు పోటీలు నిర్వహించారు. అనంతరం ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించి, విజేతలకు బహుమతులు అందజేశారు. నవజీవన్ బాలభవన్ కోఆర్డినేటర్ విజయరాణి, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే ఉచిత వైద్యం

ఎమ్మెల్యే వెలంపల్లి



52వ డివిజన్‌లో ప్రజలకు మందులను అందిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యే వెలంపల్లి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఖరీదైన వైద్యాన్ని ప్రజల ముంగిటకు చేరువ చేసి, వారి ఆరోగ్యానికి భద్రత కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. 37, 52 డివిజన్లలోని సచివాలయాల పరిధుల్లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాలను మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి వెలంపల్లి ప్రారంభించారు. 52వ డివిజన్‌కు సంబంధించి గణపతిరావు పార్క్, 37వ డివిజన్‌కు సంబంధించిన సుబ్బరామయ్య వీధిలోని దళవాయి సుబ్బరామయ్య వీఎంసీ పాఠశాల ప్రాంగణంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆయా శిబిరాలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే వెలంపల్లి వైద్య సేవలు అందుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని శాఖల సమన్వయంతో ఆరోగ్యసురక్ష క్యాంపు చాలా విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు.

దమ్ముంటే పులివెందులలో పోటీ చేయాలి

టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్, జనసేన నేత పవన్‌కల్యాణ్‌కు దమ్ముంటే పులివెందులలో పోటీ చేయాలని వెలంపల్లి శ్రీనివాసరావు సవాల్ విసిరారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రజలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి వర్గాన్నీ కలుస్తూ వారి సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతున్నారని వివరించారు. రాష్ట్రంలో నియోజకవర్గమే లేని వ్యక్తి పవన్ కల్యాణ్ అని ఎద్దేవా చేశారు. జనసేన నేత నాదెండ్ల మనోహర్‌కు కళ్లు మందగించినట్టు ఉన్నాయన్నారు. ఏపీ జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్‌కొఠారి, 52వ పార్టీ డివిజన్ ఇన్‌చార్జి తంగెళ్ల రామచంద్రరావు, నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

దుర్గగుడి చైర్మన్‌కు పరామర్శ



రాంబాబును పరామర్శిస్తున్న వై.వి.సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబును టీటీడీ మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి బుధవారం పరామర్శించారు. రాంబాబు తండ్రి బాబూరావు సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వై.వి.సుబ్బారెడ్డి బుధవారం ఉదయం నగరానికి చేరుకున్నారు. కేఎల్‌రావునగర్ వీఎంసీ కాలనీలోని రాంబాబు నివాసానికి వెళ్లి బాబూరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొద్దిసేపు రాంబాబుతో మాట్లాడి ధైర్యం చెప్పారు. వై.వి.సుబ్బారెడ్డి వెంట ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కోఠారి, కార్పొరేటర్ యలకల చలపతిరావు తదితరులు ఉన్నారు.

జగనన్న వచ్చాకే పేదలకు సంతోషం



34వ డివిజన్‌లో బోర్డును ఆవిష్కరిస్తున్న వెలంపల్లి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాతే పేదలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 34, 37 డివిజన్ల సచివాలయాల పరిధుల్లో బుధవారం ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. సచివాలయం పరిధిలో ప్రజలకు అందిన లబ్ధిని, జరిగిన అభివృద్ధిని వివరించే బోర్డులను ఆయా డివిజన్లలో అధికారులు ఏర్పాటు చేశారు. ఆ సమాచార బోర్డులను స్థానిక కార్పొరేటర్లతో కలిసి వెలంపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో పార్టీ పతాకాలను ఎగురవేశారు. అనంతరం వెలంపల్లి మాట్లాడుతూ.. జగనన్న చేసిన మంచిని ప్రజలకు తెలిపేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏమి చేసిందనే సమచారాన్ని ప్రజలకు తెలియజేసే బోర్డులను ఆయా సచివాలయ పరిధుల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. చంద్రబాబు చేసిన మోసాలను వివరిస్తూ, తాము చేసిన లబ్ధిని ప్రజలకు తెలుపుతున్నామన్నారు. అనంతరం ఆయా డివిజన్లలో పర్యటిస్తూ అభివృద్ధిని గురించి చర్చించారు. 34వ డివిజన్ కార్పొరేటర్ బండి పుణ్యశీల, ఏపీ జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, సివిల్ సప్లయీస్ కమిటీ సభ్యుడు తనుబుద్ధి చంద్రశేఖరరెడ్డి, నాయకులు యశోధర, గ్రంధి రమేష్ (బుజ్జి), మాబు, వంశీ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి



ఫ్యాషన్ షోలో విద్యార్థినులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలకు తగిన విధంగా నైపుణ్యాలు పెంచుకోవాలని తాడిగడప మునిసిపల్ కమిషనర్ ఎస్.ప్రకాష్ సూచించారు. అందుకు మార్కెట్‌లో ఎన్నో రకాల పుస్తకాలు, ఇతర మార్గాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. నలంద డిగ్రీ కళాశాల కమ్యూనికేషన్ స్కిల్స్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం కాగ్నిషన్ 2023 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకాష్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించడానికి, నైపుణ్యాలు వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. చదువుతో పాటు, వివిధ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, తమ ఆసక్తికి అనుగుణంగా కేరీర్‌ను ఎంచుకోవాలని సూచించారు. పోటీ ప్రపంచంలో చిన్న విషయాలకు కుంగిపోరాదని, జీవితంలో విజయాలు, వైఫల్యాలు సమానంగా చూస్తూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. నగరంలోని ఇంటర్మీడియెట్, డిగ్రీ కళాశాలల నుంచి 200 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఫ్యాషన్ షో, సంప్రదాయ నృత్యాలు అలరించాయి. కమ్యూనికేషన్ స్కిల్స్ విభాగాధిపతి బి.రజనీప్రదీప, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

మానసిక దివ్యాంగులకు పోటీలు



భవానీపురం(విజయవాడపశ్చిమ): మానసిక దివ్యాంగుల (బుద్ధిమాంద్యం)ను సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రిన్సిపాల్ జె.సునీత తెలిపారు. విద్యాధరపురం సంజీవయ్య కాలనీలోని భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లోని బుద్ధిమంద్యంగల పిల్లలను ఉత్సాహపరచేందుకు బుధవారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. పిల్లలతో దీపావళి టపాసులను కాల్పించటంతోపాటు మ్యూజికల్ చైర్, పాసింగ్ బాల్, త్రో బాల్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పిల్లలు ఆనందంతో కేరింతలు కొడుతుంటే తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. మానసిక స్థితి సరిగాలేని పిల్లలను తీర్చిదిద్ది సాధారణ పిల్లలుగా వారిని సమాజంలో కలిసిపోయేలా చేసేందుకు భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ కృషి చేస్తోందని చెప్పారు. మరిన్ని వివరాలకు 99859 51397 నెంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

బాలికల భద్రత.. సామాజిక బాధ్యత



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌ఐ అనూష, రమేష్

భవానీపురం(విజయవాడపశ్చిమ): బాలికల సంరక్షణ, భద్రతను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని భవానీపురం మహిళా ఎస్‌ఐ అనూష సూచించారు. బాలల హక్కుల పరిరక్షణ, అవగాహన చైతన్య వారోత్సవాల్లో భాగంగా భవానీపురం ఐరన్‌యార్డ్‌లోగల ఏపీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల (మైనార్టీ బాలికల) వసతి గృహంలో బుధవారం నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆపదలో బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ దిశ యాప్ ఆవశ్యకతను వివరించారు. అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండా లని సూచించారు. బాలల సంరక్షణ కోసం ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సంస్థ 25 ఏళ్లుగా చేస్తున్న సేవలను కొనియాడారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో ఆర్డినేటర్ అరవ రమేష్ మాట్లాడుతూ.. ఏటా నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు క్రమం తప్పకుండా బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఆపదలో ఉన్నట్లు గమనిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100, లేదా 112, మహిళా హెల్ప్ లైన్ 181కు తెలియజేసి సహాయం పొందాలని సూచించారు. కోటే ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ బాలికల విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం బాలల హక్కు లపై చైతన్య గీతాలను ఆలపించారు. ఎస్.శివకుమారి, కృపా ఫౌండేషన్ అధినేత రవీంద్ర, పాఠశాల ప్రిన్సిపాల్ జి.ఎమిలి కాంతమ్మ, ఎస్‌కే నజీర బేగం, సీహెచ్ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కులపై ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం బాలల హక్కుల పరిరక్షణపై బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు.

17, 18 తేదీల్లో గిరిజన సంక్షేమంపై జాతీయ సదస్సు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, ప్రిన్సిపాల్ నారాయణరావు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కేబీఎన్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 17, 18 తేదీల్లో 'భారతదేశంలోని గిరిజనుల సంరక్షణ, అభివృద్ధిని విస్తృతం చేసే ప్రస్తుత అవకాశాలు' అంశంపై జాతీయ సదస్సు జరుగుతుందని కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను తూనికుంట్ల శ్రీనివాసు బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్, కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగాల ఆధ్వర్యంలో ఈ జాతీయ సదస్సు జరుగుతుందని తెలిపారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ సౌజన్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ.. 17వ తేదీ జరిగే సదస్సు ప్రారంభోత్సవ సభకు ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య శ్రీనివాసన్, ఏపీ ఉన్నత విద్యా రెగ్యులేటరీ అండ్ మోనటరింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు ఆచార్య పి.విజయప్రకాష్, కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య సూర్యచంద్రరావు తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని వివరించారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, సదస్సు కనీవ్నర్ డాక్టర్ సీహెచ్ వేణుబాబు, కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగాధిపతి ఎన్.హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్లినికల్ రీసెర్చ్‌తో ఉజ్వల భవిష్యత్తు

సాక్షి, అమరావతి: క్లినికల్ రీసెర్చ్‌ను కెరీర్‌గా తీసుకునే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని కావాక్సియన్ క్లినికల్ రీసెర్చ్ సంస్థ డైరెక్టర్ కరిష్మా రాంపల్లి అన్నారు. విజయవాడలోని సిద్ధార్థ మహిళా కళాశాలలో 'క్లినికల్ రీసెర్చ్' అంశంపై మూడు రోజుల వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కరిష్మా మాట్లాడుతూ.. ప్రజారోగ్యాన్ని అధ్యయనం చేయడంలో క్లినికల్ రీసెర్చ్ ఎంతో కీలకమన్నారు. కొత్త వ్యాధులకు చికిత్స, నిరోధించడానికి కొత్త మందుల తయారీలో కీలక భాగస్వామ్యం ఉంటుందన్నారు. ప్రాణాంతక వ్యాధి, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యతో జీవిస్తున్న వ్యక్తుల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో అనేక పరిశోధనలు సాగుతున్నాయన్నారు. ఇందులో భాగంగానే క్లినికల్ రీసెర్చ్ విద్యార్థులకు అంతర్జాతీయ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని వివరించారు. గెస్ట్ లెక్చరర్‌గా తన్మయ్ క్లినికల్ డేటా మేనేజ్‌మెంట్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం క్లినికల్ రీసెర్చ్‌లో హాండ్స్ ఆన్ ట్రైనింగ్ అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ టి.విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ ఎస్.కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇష్టంతో చదివితే లక్ష్యాలను చేరుకోవచ్చు

రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శంఖబ్రాత



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఏడీజీపీ శంఖబ్రాత

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివితే జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శంఖబ్రాత సూచించారు. నగరంలోని శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ వార్షికోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శంఖబ్రాత సివిల్స్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. తమ యాటిట్యూడ్‌ను ఎలా సరిచేసుకోవాలి వంటి అంశాలను వివరించారు. సివిల్స్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు, గ్రూప్-1 వంటి ఇతర పోటీ పరీక్షల్లో సులువుగా విజయం సాధించొచ్చని సూచించారు. సివిల్స్ లక్ష్యంతో ప్రతి విద్యార్థీ కృషి చేస్తే కచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించే అవకాశం ఉందన్నారు. అందుకోసం కృషి, పట్టుదల, నిరంతర సాధన, ఆత్మ విశ్వాసం అవసరమని స్పష్టంచేశారు. శరత్ చంద్ర అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ తోట శరత్‌చంద్ర మాట్లాడుతూ.. నిజాయతీ కలిగిన సీనియర్ ఐపీఎస్ అధికారి శంఖబ్రాత వంటి అధికారి సివిల్స్ సాధించాలనే ఆశయంతో శిక్షణ పొందుతున్న వారికి సూచనలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన చేసిన గుడ్ గవర్నెన్స్ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. తమ విద్యా సంస్థలో నాలుగేళ్లలో వందకు పైగా ఐఏఎస్, 90కి పైగా గ్రూప్-1 ర్యాంకులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థలో శిక్షణ పొంది సివిల్స్‌లో ర్యాంకులు సాధించిన వారిని సత్కరించారు.

ఆంధ్రా బ్యాంకు శతాబ్ది ఉత్సవ ర్యాలీ



ఆంధ్రా బ్యాంకు శతాబ్ది ఉత్సవ ర్యాలీని ప్రారంభిస్తున్న రిటైర్డ్ సర్కిల్ జీఎం నాంచారయ్య

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఆంధ్ర బ్యాంక్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఆంధ్ర కార్పొరేషన్ యూనియన్ బ్యాంక్ రిటైర్డ్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆంధ్ర బ్యాంక్ రిటైర్డ్ సర్కిల్ జనరల్ మేనేజర్ కె.నాంచారయ్య తెలిపారు. అందులో భాగంగా బుధవారం బిషప్ అజరయ్య పాఠశాల నుంచి సీతారాంపురం ఆంధ్ర బ్యాంక్ శాఖ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని నాంచారయ్య జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బందరులో భోగరాజు పట్టాభి సీతారామయ్య ఆంధ్ర బ్యాంకును ప్రారంభించారని, ఆ తరువాత వేలాది శాఖలుగా విస్తరించిందని తెలిపారు. వేల మందికి ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి పట్టాభి సీతారామయ్య అని కొనియాడారు. బ్యాంకింగ్ సేవలను ప్రజలకు చేరువ చేసిన ఏకైక వ్యక్తని ప్రశంసించారు. 97వ సంవత్సరంలో ఆంధ్ర బ్యాంకును యూనియన్ బ్యాంకులో విలీనం చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర బ్యాంకును ప్రారంభించి వంద సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. అసోసియేషన్ కన్వీనర్ జొన్నలగడ్డ వెంకటరత్నం మాట్లాడుతూ.. ఈ నెల 18న ఏలూరు రోడ్డులోని మిషనరీస్ ఆఫ్ చారిటీలో పేదలకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేస్తామన్నారు. 19న బ్యాంక్ ప్రస్తుత జనరల్ మేనేజర్లు, రిటైర్డ్ జనరల్ మేనేజర్ల మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తామని, 20న కానూరులోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజన సౌకర్యం కల్పిస్తామని, 23వ తేదీన ఆంధ్ర బ్యాంక్ జోనల్ కార్యాలయంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య సిల్వర్ కాయిన్‌ను విడుదల చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీజీఎం ఎ.సత్యనారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఐలా కమిషనర్‌గా మధు

ఆటోనగర్ (విజయవాడ తూర్పు): జవహర్ ఆటోనగర్‌లో శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపుతామని ఐలా కమిషనర్ ఎం.మధు తెలిపారు. ఆయన ఐలా కమిషనర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికవాడలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఏడాది నుంచి ఐలా ఇన్‌చార్జి కమిషనర్‌గా ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విధులు నిర్వహిస్తున్నారు. ఇన్నాళ్లకు కమిషనర్‌ను నియమించారు.

తెలుగు హాస్యానికి చిరునామా ముళ్లపూడి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): తెలుగు హాస్యానికి చిరునామా ముళ్లపూడి వెంకటరమణ అని ప్రముఖ సాహితీ విమర్శకురాలు సిహెచ్ సుశీలమ్మ అన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ పుస్తక వారోత్సవాల్లో భాగంగా సొసైటీ గ్రంథాలయం ఆవరణలో 'ముళ్లపూడి హాస్య రచనలు' అంశంపై బుధవారం సాయంత్రం సదస్సు నిర్వహించారు. సుశీలమ్మ మాట్లాడుతూ.. ముళ్లపూడి వెంకటరమణ అందించిన సాహిత్యంలో హాస్యం అద్భుతమని కొనియాడారు. ఆత్మీయ అతిథిగా హాజరైన సాహితీవేత్త నండూరి రాజగోపాల్ మాట్లాడుతూ.. ముళ్లపూడి, బాపు సాగించిన సాహితీ కృషి అమోఘమన్నారు. రచయిత జి.వి.పూర్ణచంద్, సంస్థ గౌరవాధ్యక్షుడు బెల్లపు బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.